# కృపావతితో మూడురోజులు

౧

విశ్వనాథం మొదటినవల 'కళ్యాణి' ప్రచురితం అయినవెంటనే తెలుగు దేశంలో ఇంతవరకు ఇట్టిగొప్ప నవల వెలువడలేదని పత్రికలు పొగిడాయి.

అందుతో విశ్వనాథం ఉబ్బితబ్బిబ్బులు అయాడు. పశ్చిమగోదావరిజిల్లాలో పుట్టి స్కూలుఫైనలు వరకు గోదావరి కాలువ ఒడ్డున వున్న తణుకులో చదువుకుని ఆతరవాత అఖండగోదావరీతీరస్థమైన రాజమండ్రిలో బియ్యేవరకు చదివి ఇప్పుడు మద్రాసులో లాకాలేజీలో 'ఎఫ్.ఎల్' క్లాసులో చదువుతూ వున్న- ఇరవై ఒక్క సంవత్సరాల వయస్సుగల విశ్వనాథానికి 'కళ్యాణి' తెచ్చిన కీర్తితో కొంచెం తల తిరిగింది.

అతని రెండో నవలకోసం ఆంధ్రప్రపంచం స్వాతివానకు ముత్యపు చిప్పలాగు ఎదురుచూస్తూ వున్నట్లుకూడా అతనికి తోచింది.

గోదావరినీళ్లు తాగుతూ రాజమండ్రిలో తాను వ్రాసిన 'కళ్యాణి' నవలకంటె మద్రాసుమహానగరం వచ్చాక తాను వ్రాసిన నవల ఉత్కృష్టతరంగా ఉండాలని అతడు అను...డు.

...డో నవలకు ప్రారంభం చేశాడు. వ్రాసినంతవరకు ఒక మిత్రుడికి చదివి వినిపించాడు. ఆమిత్రుడు మొదటినవలమీాద ఈ నవల మేలుగావుందని చెప్పాడు.

కాని విశ్వనాథుని అంతరాత్మ ఆ ఆంతరంగికమిత్రుని అభిప్రాయాన్ని ఎందుకుచేతనో అంగీకరించలేదు. మొదటినవలలో లేని లోటు—ఇట్టిది, అట్టిది అని చెప్పరానిలోటు ఏదో ఒకటి—తన ఈ రెండో నవలలో పొడసూపిందని అతనికి అనుమానం తోచింది.

ఈనవలలో నాయక ఒకవ్యభిచారిణి. నవలలోనిగాథ అంతా ఆ వ్యభిచారిణి ప్రయివేటు జీవితం. విశ్వనాథానికి ఇంతవరకు వ్యభిచారిణుల ప్రయివేటు జీవితాల విషయంలో ఏమీా అనుభవంలేదు.

భావనాబలంచేత ఎంతవ్రాస్తే మాత్రం అది స్వభావోక్తి అవుతుంది?

ఒక కులట ప్రయివేటు జీవితం యథాతథంగా ఉన్నదున్నట్లు చిత్రించాలంటే వ్రాతగానికి కులటల ప్రయివేటు జీవితాలతో మంచి పరిచయంవుండాలి. పరిచయం లేకుండా ఏమివ్రాసినా అది స్వాభ... రచన అనిపించుకోదు.

కాబట్టి విశ్వనాథునికి కుల... ప్రయివేటు జీవితాలు పరికిద్దా... వాంఛకలిగింది. ఆసంగతి మి...లతో చెప్పాడు.

అతనిహితంకోరే మిత్రులు ...దుకు అంగీకరించలేదు. '...నాథం! జాగ్రత్త. వ్యభిచా...గృహానికి వెళ్ళి తప్పించుకు ...డం కష్టం.' అన్నారు.

'కష్టం అనుభవంలోకి వ... కాని చక్కనికథ వ్రాయటం ...స్తరం' అన్నాడు విశ్వనాథం.

"ఏదో కులట ఇంటికి వెళతా... చాని ప్రయివేటు జీవితంతో ...చయం ఏర్పడేలోపుగా నీవు ద... మాయల్లో పడిపోవచ్చు. మ... కథవ్రాసి మాకు అందరికీ ... మహనీయమైన ఆనందాన్ని ...గించినప్పటికీ వ్యక్తిపరంగా ...నైతికపతనాన్ని పొంది దుః...పొందుతావు' అని మిత్రులు ...న్నారు.

'అట్లా ఎప్పటికీ కాదు. ... అంత నీచుణ్ణి కాదు. ... ఆత్మసంయమశక్తి ... ఎఱుగుదును.' అని... నాథం గర్వంతో ...న్నాడు.

రచయిత :

తోలేటి గంగాధరము, ఎం.యే.

## ౨

కాని విశ్వనాథానికి వ్యభిచార గృహానికి పోవడం అనుకున్నంత సులభం కాలేదు.

అతడు అతిసిగ్గరి.

పైగా అతడికి అట్టి విషయాల్లో పూర్వానుభవం ఏమీ లేదు.

వ్యభిచారగృహానికి ఎల్లా వెళ్ళడం, ఏమని మాట్లాడడం అతనికి అవగాహన కాలేదు.

తాను ఒక గొప్ప నవలాకారుణ్ణి అనీ, తన మొదటినవల పత్రికల విశేషప్రశంస పొందిందనీ, తాను ఇప్పుడు రెండోనవల వ్రాస్తున్నాననీ, దానిలో నాయక ఐనఒక వ్యభిచారిణి జీవితం యథాతథంగా వర్ణించడానికి మాత్రమే తాను వ్యభిచారగృహానికి వచ్చాననీ తానుపోయే వ్యభిచారగృహంలోని వ్యభిచారిణితో చెప్పవచ్చునా ?

చెపితే ఏముంది? రంగం చెడిపోతుందని అతనికి తెలుసు. వ్యభిచారగృహానికి వెళ్ళి ఆవ్యభిచారిణ్ణి అంటకుండా ముట్టకుండా ఆమె జీవితంతో పరిచయం సంపాదించడమెట్లా? నవలాకారుడు సంశయగ్రస్తుడు అయాడు.

అందుమీద అతడు సంగీతం పాడే వ్యభిచారిణ్ణి సందర్శించి పాట పాడించి, ఆయిల్లు, ఆయింటి వాతావరణం చూచివద్దామని నిశ్చయించుకున్నాడు.

రిక్షావాళ్లనుపట్టాడు. భోగట్టా తీశాడు. ముల్లాసాహేబ్ వీధిలో బాగా పాటలుపాడే వ్యభిచారిణులు వున్నారని తెలుసుకున్నాడు. ఒకరిక్షావానికి పావలాయిచ్చి అట్టి వ్యభిచారిణులు చాలామందివున్న ఇంటినెంబరు ఒకటి తెలుసుకున్నాడు.

## 3

ఒకనాటి సాయంకాలం దీపాల వేళ విశ్వనాథం ముల్లాసాహేబ్ వీధిలోని ఒకపెద్దయింటిలో ప్రవేశించాడు.

స్థూలకాయురాలైన ఒకవృద్ధ వనిత నవ్వుమొగంతో అతనికి ఎదురువచ్చింది. ఆగృహానికి ఆమె యజమానురాలని విశ్వనాథం అనుకున్నాడు.

ఆమె అతణ్ణి ఒక పెద్దహాలులోకి తీసుకు వెళ్ళింది. యౌవనమూ, అందమూ ఆమెను ఏనాడో వదిలివేసినా ఆమె చమత్కారంగా కళ్లూ, ఒళ్లూ తిప్పుకోవడం మొదలయిన పూర్వవాసనల్ని ఇంకా పూర్తిగా వదిలివేయలేదు.

ఆహాలులో నడుమను ఒకబల్ల, చుట్టూ చాలాకుర్చీలు వున్నాయి. ఆమె అతణ్ణి ఒకకుర్చీమీద కూర్చోమన్నది. వెండిపళ్ళెంలో తామలపాకులూ, చెక్కపొడీ ఉంచి తీసుకువచ్చి అతనిముందు టేబిలుమీద పెట్టింది.

పైగా అన్నది 'మీరు రాత్రి అంతా వుండతలుచుకున్నారా? లేక కొంచెంసేపు. . .'

మాటకు అడ్డంవచ్చి అతను అన్నాడు: 'కాదు. ఈరాత్రికి నేను సంగీతంమాత్రంవిని ఆనందించే కుతూహలంతో వచ్చాను. ఇక్కడ చాలామంది చక్కగా సంగీతంపాడేవారువున్నారని వినివున్నాను.'

ఆమాటకు ఆవృద్ధవనిత నవ్వింది. అది బలవంతంగా తెచ్చుకున్ననవ్వు. ఆమెవయస్సుకీ, ఆమె స్థౌల్యానికి అది ఎంతమాత్రమూ తగింది వుండలేదనేసంగతి విశ్వనాథం కనిపెట్టాడు.

ఆమెఅన్నది: 'కృపావతిఅనే పిల్ల చాలా బాగాపాడుతుంది ఆమెది కోకిలకంఠం. కంఠమార్యానికి ఆమెతో సాటివచ్చే మద్రాసు మహాపట్టణంలో



పండిత డి. గోపాలాచార్యులవారి
బాలభాస్కర
బిడ్డల
లివర్ & స్ప్లీన్
వ్యాధులను పోగొట్టి ఆరోగ్యవంతులనుగ చేయును.
వివరములు :—
ఆయుర్వేదాశ్రమము, మదరాసు.

ఒకరులేరు. ఆమెపాట వినడానికి ఐదురూపాయిలు ఈయవలసి వుంటుంది.'

ఆమె అవాక్యాల్లో కనిపించిన వ్యాపారదృష్టికి అతడు చాలా ఆశ్చర్యపడ్డాడు. 'రూపాయిలు ఒక లెక్కలో సంగతికాదు. నేను ఆమెనుచూడవచ్చునా?' అని అడిగాడు.

వృద్ధవనిత మళ్ళీ నవ్వింది. ఈసారి ఆమెనవ్వులో అతన్ని ఏదో తేలికగాచూచే భావంతరళించింది. 'ఒట్టిపాట వినడానికా, స్వామీ! వచ్చావు' అనే ఉపాలంభం ఆనవ్వులో గర్భితమైవున్నట్లు విశ్వనాథానికి ద్యోతకమైంది.

'దయచేసి లోపలికిరండి' అంటూ ఆమె విశ్వనాథాన్ని ఒక చిన్నగదిలోనికి తీసుకు వెళ్ళింది. ఆగది అతి శోభాయమానంగా అలంకరింపబడివుంది.

'నేను కృపావతిని తీసుకువస్తాను. కాని, అన్నట్టు అడగడమే మరిచిపోయాను, తమరు ఒకకప్పు కాఫీకాని, కాసిని వేడిపాలు కాని, మరేదైనా పానీయంకాని తీసుకోరూ?' అన్నది వృద్ధవనిత.

'వద్దు, వద్దు—ఏమీవద్దు.' అన్నాడు విశ్వనాథము.

ఆమె ఎంత అతిధిపూజావ్యగ్ర హృదయాన్ని ప్రదర్శించింది! కూతుర్ని పెళ్ళిచూపులు చూడ్డానికి వచ్చిన వరుణ్ణి అత్తమర్యాదచేసిన దానికంటె ఎక్కువగా తన్ను ఆమె మర్యాదచేస్తూవుంది. యువకులు ఈవ్యభిచార గృహాలకువచ్చి మోసపోవడంలో ఆశ్చర్యం ఏముంది అని అనుకున్నాడు విశ్వనాథము.

౪

ఆవృద్ధవనిత చేయిఒకటి ఆగదిలోకివున్న కర్టెన్‌ను ఒకదానిని ఒత్తిగించింది. ఒకయువతి గడప దాటి విశ్వనాథము కూర్చున్న గదిలోకి వచ్చింది.

ఆమె దివ్యసుందరాంగి.

'ఈ దివ్యసుందరాంగి వ్యభిచారిణి కాగలదా?' అనుకున్నాడు విశ్వనాథం.

ఆమెకు పందొమ్మిది, ఇరవై ఏళ్ళకంటె ఎక్కువవుండవు. బాగా పొడుగూకాదు, అంతపొట్టీకాదు. ఆమె వదనంమీద పవిత్రభావం వలస నెలకొనివుంది.

ఆమె శిరోజాలు తుమ్మెదరెక్కలకంటె నల్లగావున్నాయి. అంతటి నల్లటివెంట్రుకల్ని రంగనాథము మరి ఎక్కడా చూడలేదు. ఆశిరోజాల నలుపురంగుకి ఈడైన నలుపు రంగు ఆమెవద్దనే ఆమె విశాల నేత్రాల విషయంలోవుంది.

కను, ముక్కులు కమనీయమైన తీరులో వున్నాయి. మాట్లాడినా, నవ్వినా ఆమె కుడిబుగ్గ చొట్టబడి ఆ ముఖానికి శోభకూరుస్తుంది. ఆమె పెదిమలు చూచీ చూడడంలో సంగీతాన్ని వినిపిస్తున్నాయా అన్నట్లుగా అతినాజూకుగా వున్నాయి.

తీర్చి, దిద్దినట్లువున్న ఈ అవయవాలకంటె ఆమెవదనసీమలో పండబారుతూ వలస నెలకొనివున్న పవి



ఎందుకీ
నిరుత్సాహం
జీవామృతము ఉందిగా

పాపం, చాలా మంది చిన్నతన
తెలివితక్కువ వల్లనైతేనేమి మధ్యమధ
వచ్చే రుగ్మతలవల్లనైతేనేమి జీవచ్ఛవ
లై జీవితాన్ని యీదురోమంటో యీడ
స్తూవుంటారు. పాపం, వాళ్లు ప్రతి నిః
షమూ నిరుత్సాహపడుతూ వుంటారు.

ఒక అవస్థలో చిక్కాక, దాన్ని
గురించి దుఃఖించడమువల్ల లాభంలేదు
సుఖమయజీవనానికి ఏదైనా మార్గ
వెతకాలి. అటువంటి వారికి యీప్రశ్న
ఈ సలహా:—ఎందుకీ నిరుత్సాహం
జీవామృతము వుందిగా!

పోయిన బలమును ప్రసాదించడా
నికి, జీవితోత్సాహాన్ని కలిగించడాని
జీవామృతము ఎంతో పేరు ప్రఖ్యా
తులు గడించింది. జీవామృత సేవనము
బలము, తేజస్సు ఉత్సాహము-వీటి
ప్రసాదిస్తుంది.

బలానికి
రక్తానికి
పెట్టినది పేరు
ఆయుర్వేదాశ్రమం
(స్థాపితము.1898)
మదరాస్.

భావంచేతనే ఆమె అంత అతి కసుందరిగావున్నదని విశ్వనాథం నుకున్నాడు.

ఆమె రూపంలో ఏదో కమనీ మైన ఆకర్షణవున్నదని అతను వించాడు. టాకీరంగంలో కనక వేశిస్తే ఆమె నార్మాషేరర్‌తో టికి రాగలదని విశ్వనాథంతనలో నుకున్నాడు.

తన ఎదట అతిలోకసుందరాంగి పావతి నిలిచివున్నది. ఇక సం షణ సాగించడం ఎట్లా? అతనికి మీ తెలియలేదు. అతని హృద ం తొందరగా కొట్టుకోడానికి రంభించింది. శరీరం కొంచెం పించడానికి మొదలు పెట్టింది. గా అతడు సిగ్గుతో మునిగి యాడు.

'వ్యభిచారిణి అయిన స్త్రీతో భాషణ ఎట్లా ప్రారంభించాలి' నేజిజ్ఞాస అతణ్ణి పీడింపజొచ్చింది. జిజ్ఞాసకు అతనికేమీ మీమాంసం దొరకలేదు.

తుదకు ధైర్యం తెచ్చుకుని 'నీ రు ఏమిటి?' అని ప్రశ్నించాడు. న్యోన్యసంభాషణకు ఆ ప్రశ్న ంచి ఆరంభమని అతను అను న్నాడు.

కృపావతి మందహాసం చేసింది. మె చెప్పివుండలేదూ?' అని ారుప్రశ్న వేసింది.

విశ్వనాథం తెల్లమొగం వేశా . తాను ప్రశ్న వేసేటప్పుడు ఈ ారుప్రశ్న వేసుకునేపాటి ఆలో న తనకు ఎందుకు లేకపోయింది అని తన్నుతాను నిందించుకున్నాడు.

అక్కడ తన ప్రవర్తన ఏమీ బాగాలేదు. తన తెలివి అంతా తెల్లవారిపోయింది. ఆ అతిలోక సుందరి తన్నుగూర్చి లాఘవంగా తలుస్తుందేమో!

అతడు అన్నాడు: 'అవును, అవును. ఆమె చెప్పింది. అయితే నీవు కృపావతివా?'

'అవును. అది నాపేరే. మీ పేరు నేను తెలుసుకోవచ్చునా?' అన్నది కృపావతి.

'నాపేరు వి...కాదు – నారాయణ—నారాయణస్వామి.' అని విశ్వనాథం అబద్ధం ఆడాడు. ఆ తరవాత అన్నాడు 'నిలబడేవున్నావేమి, కృపావతీ!, అల్లా కుర్చీమీద కూర్చో.'

కూర్చోమనే ఈ కోరికను కూడా ఆమె మార్చివేసి తన్ను మార్చుదుకదా అని విశ్వనాథం భయపడ్డాడు. ఆమె చాలా తెలివైంది. కాబట్టి ఆమెతో పలికే ప్రతిమాటా ఆచి, తూచి వేయాలి.

పాపం, ఈసారి కృపావతి అతనికి ఏమీబదులు చెప్పలేదు.

ఆగోడ పక్కమంచంమీది పరుపుమీద ఒకచివరగా ఆమె కూచుంది. సమీపాన్ని ఒకకిటికీ. ఆకిటికీకి అవతల ఒక చిన్నతోట.

విశ్వనాథం పరుపు అంచుని చూశాడు, కిటికీని చూశాడు, అవతల తోటనుచూశాడు—చూడ్డమేకాని అతని నోటివెంట మాట పెగలడం లేదు.

ఇకమీద కృపావతితో ఏమని మాటలాడడం? రెండుమూడు నిమిషాలు అతనికి ఏమీ తోచలేదు. తరవాత అతనికి సంగీతం సంగతి జ్ఞాపకంవచ్చింది. సంగీతం పాడించడంకోసమేకదా అతను ఆమెను అక్కడికి రప్పించింది. ఏమిటి ఇది? ఇంతమందమతితనంలో పడిపోతున్నానని అతను లోలోపల సిగ్గుపడ్డాడు.

'కృపావతీ! హిందీపాటలు ఏమైనా పాడగలవా?' అని అడిగాడు.

'ఈ కాలంలో పాడగల ఏ పడతికి కొన్ని హిందీపాటలు కూడా రాకుండా వుంటాయి?' అని కృపావతి అన్నది.

అవును. నిజమే. ఈ కాలంలో ఏవో రెండు హిందీపాటలు రాని పాటకత్తె ఎవతె? కృపావతి ప్రతిప్రశ్న విన్నతరవాత విశ్వనాథానికి తాను ఆదిలో వేసిన ప్రశ్న అనవసరంగా వేసిందని తోచింది. తన తెలివి మరి వొకసారి ఇట్లా తెల్లవారిపోయింది.

ఆమె ప్రతిప్రశ్నకు అవకాశం లేనిరీతిగా ఎఫ్.ఎల్ చదువుతూవున్న తాను మాటలు ఆడనేలేడా?

'అవును. కృపావతీ! నీవు చెప్పింది నిజమే. రాగజ్ఞానంగల స్త్రీలకు హిందీపాటలు వచ్చివుండడం ఈ రోజుల్లో పరిపాటే అయివుంది.' అన్నాడు.

ఆమీద మళ్లీ సంభాషణ ఎట్లా ప్రారంభించాలో అతనికి తోచలేదు. ఆలోచించి, ఆలోచించి

మళ్లీ వొక ప్రశ్న వేశాడు. 'కృపావతీ! నువ్వు సంగీతాన్ని చిన్నప్పుడే నేర్చుకున్నావా ?'

ఆప్రశ్న అతని నోరుదాటినతోడనే విశ్వనాథానికి మళ్లీ భయం తోచింది. ఆ ప్రశ్నలో ఏమంత విశేషంలేదనీ, ఆ ప్రశ్న తనవంటి విద్యార్థికుడు వేయవలసిందికాదనీ, అది కేవలమూ వొట్టి తోచనిప్రశ్న అనీ అతడు అనుకున్నాడు.

దీనిని కృపావతి తప్పకుండా లాఘవపరచి ఏదో మారుప్రశ్న వేసి తన్ను మాడుస్తుందని అతడు భయపడ్డాడు.

కాని కృపావతి అట్టిది ఏమీ చేయలేదు. మృదువుగా, మధురంగా ఇట్లా చెప్పింది. 'సంగీతం మాయింట్లో అందరికీవచ్చు. చిన్నప్పటినుంచీ సంగీతమంటే నాకు ఎంతో ఇష్టం. ఏదో సంసారపక్షంగా నేర్చుకున్నాను. 'శాస్త్రకట్టు శిక్షణమాత్రం లేదు.'

కృపావతి ఈమాదిరిగా మాట్లాడినందుకు విశ్వనాథానికి చాలా ఆనందమైంది. 'సంగీతం విషయంలో శాస్త్రకట్టుశిక్షణలో నాకు అట్టే నమ్మకంలేదు. శాస్త్రకట్టు సంగీతంపాడే భాగవతారులంటే నాకు తలనొప్పి' అని అన్నాడు.

ఈమాటకు ఎట్టి ప్రత్యుత్తరం వస్తుందో అని అతడు భయపడ్డాడు.

కృపావతి ముఖంవైపు నిదానంగా చూశాడు. ప్రతిప్రశ్నలతో తన్ను కొంచెపరచవద్దు అనే మాదిరిగావుంది ఆ సమయంలో అతని చూపు.

ఆచూపుయొక్క అర్థాన్ని ఆమె అవగాహనచేసుకుంది కాబోలు ఆమె అతన్ని ఏమీ ప్రతిప్రశ్నలతో పీడింపలేదు. 'మీరు చెప్పింది నిజమేకావచ్చు. ఏమైనా రెండు పాటలు పాడమంటారా?' అని నెమ్మదిగా, నాజూకుగా అడిగింది.

పాడమన్నట్లుగా విశ్వనాథము తల ఊపాడు.

'హోము హార్మోనియంకాని, వీణకాని తెచ్చేదా?' అని అడుగుతూ ఆమె లేవపోయింది.

'వద్దు. సాధనాలు ఏమీ తేవద్దు. సాధనసహాయంలేకుండా కంఠంతో పాడినపాటలంటేనే నాకు సరదా. కంఠమాధుర్యాన్ని సంగీతసాధనాలు పాడుచేస్తాయి అని నా భావం. నీకు ఈవిషయం కొంచెం ఆశ్చర్యంగా వుండవచ్చు.' అన్నాడు విశ్వనాథం.

'ఆశ్చర్యం లేదు, ఏమీ లేదు. అది అంతా రుచిభేదం. మీ అభిప్రాయం నాకు అర్థమైంది.' అని కృపావతి మెల్లగా అంది.

విశ్వనాథానికి చాలా ఆనందమైంది. కృపావతి తన్ను మాటలతో గారించనందుకు అతనికి చాలా సంతోషమైంది. సాధనసాయంలేని సంగీతమే బాగా వుంటుందని తాను అంటే ఇదివరకు చాలామంది తన్ను ఆక్షేపించారు. ఇప్పుడు కృపావతి తన్ను ఆక్షేపించలేదు సరికదా పైగా తనసంగతి ఆమెకు అర్థమైనట్లుగా, తనరుచి ఆమెకు బోధపడినట్లుగా కనిపిస్తోంది. తన్ను అర్థ చేసుకోగలవ్యక్తి ఇన్నాళ్లకు అ నికి కనిపించింది.

కృపావతిపాట పాడడానికి ప్రా రంభించింది.

ఆ కంఠం కంచుగీచినట్లువుం జీర, గీర ఏమీ లేదు.

మంత్రముగ్ధుడు అయినట్లు వి నాథం ఆపాట విన్నాడు.

విని విని అతడు మైమరచి యాడు. అతని నేత్రాలు అప్రం త్నంగా నిమీలితాలు అయి యాయి. పాడి, పాడి కృపా కీర్తన ముగించింది.

ఆమెపాట ముగించినా విశ్వ థుడు ఇంకా సమాధిలోనుం లేవలేదు. చాలాసేపటికి కాని అ నికి కళ్లు విడలేదు. పారవశ్యాన్ని అతడు ప్రజల్లో పడేసరికి చాలాసే పట్టింది.

ఈలోగా కృపావతి అతనిమ ఖాన్ని యతినిశితంగా పరిశీలిస వుండింది. ఆమె తనముఖాన్ని పార చూస్తూవున్నట్లు అతని తెలియదు.

తన ఎదుటవున్న యువకు సంగీతానికి ఇంతగా ముగ్ధుడు అ తాడని ఆమె మొదట్లో అను లేదు. అతని గీతాప్రియత్వా ఆమె ఆశ్చర్యంలో మునిగింది.

ఇంతలో విశ్వనాథం కళ్లు చాడు. అతని నోటినుంచి బయ పడ్డ మొదటిమాటలు: 'కృపావ నీగానం గంధర్వగానాన్ని, నీకం కిన్నెరకంఠాన్ని మించివుంది. నే

ఇంతటి మధురకంఠాన్ని ఇంతవరకు ఎప్పుడూ వినివుండలేదు.'

కృపావతి నవ్వింది. ఆ నవ్వులో కృతజ్ఞత గర్భితమైవుంది. ఆసంగతి విశ్వనాధం కనిపెట్టాడు.

౫

విశ్వనాధం ఇంటికి వెళ్లాడు. దారిలోనూ, ఇంటికి వెళ్లాకా కూడా అతనికి కృపావతిని ఎక్కడో ఇంతకు పూర్వమే చూచినట్లు అనిపించింది.

ఆమె ముఖమే కాదు. ఆమె కంఠస్వరంకూడా ఈవరకు వినివున్నట్లే అతనికి జ్ఞాపకంవచ్చింది.

ఆరాత్రిఅంతా అతనికి నిద్రపట్టలేదు. ఇదివరకు ఆమెను ఎక్కడ ఎప్పుడు చూచివున్నదీ జ్ఞాపకం చేసుకోడానికి అతను చాలాప్రయత్నించాడు. కాని ఎంతసేపటికీ అతనికి జ్ఞాపకంరాలేదు.

తుదకు అతడు తనమనస్సే తనని మోసం చేస్తూవున్నట్లు అనుకున్నాడు. ఇప్పుడు చూచినముఖం, ఇప్పుడువిన్నకంఠం ఇదివరకే చూచినట్లు, ఇదివరకే విన్నట్లు అనిపించడం మానసికమోసంకాకపోతే మరి ఏమిటి?

మనస్తత్వశాస్త్రంలో అతడు చదివివున్నాడు- మనస్సు ఇట్టి మోసాన్ని చేయగలదని. ఆశాస్త్రంలో ఈ విధమైనసంగతికి ప్రత్యేకం ఒక పేరుఉన్నది కూడాను.

కాని తనశరీరాన్ని అమ్ముకునే వొక యువతినిగురించి తాను ఇంతగా విచారించడం దేనికి?

ఆమెశరీరం అతిలోకలావణ్యాన్ని తరళించునుగాక! ఆమె కంఠం అతిలోకమాధుర్యాన్ని వొలికించునుగాక! ఆమె వ్యభిచారిణి. ఆమెఊసు తనకు ఎందుకు?

మరిచిపోదామనుకుని చాలాసేపు ప్రయత్నించాడు. కాని సాధ్యంకాలేదు. ఆమెముఖం అతని మనఃఫలకం మీద ముద్రితమయ్యేవుంది; ఆమెకంఠధ్వని అతనిచెవుల్లో గింగురుమంటూనే వుంది.

౬

మరునాడు ఉదయాన్ని అతడు కొంచెం ఆలస్యంగా లేచాడు. కాలకృత్యాలు తీర్చుకొని వేడివేడి కాఫీ సేవిస్తూవున్నాడు.

గతరాత్రి వృత్తాంతం అతనికి కొత్తరూపంతో కనిపింపజొచ్చింది.

కృపావతి శరీరవిషయాన్ని, కంఠస్వర విషయాన్ని అతడు తన నవలకు వస్తువులుగా ఉపయోగింపవచ్చు.

కాని అతడు జీవితంలో వొక్క నవలాకారుడు మాత్రమేనా? పౌరుడుగా అతనికి ఇతరపనులు లేవూ? విద్యావంతుడయిన తాను ఆదర్శక పౌరుడు కావద్దూ?

అంతటి అతిలోకసుందరాంగిని-గానకోవిదను అట్టి నికృష్టస్థితిలో వదిలివేయవలసిందేనా? అది ఆ సుందరాంగికి తగినస్థితి కాదు.

ఆమెశరీరంమీద, కంఠస్వరంలోనూ అదృష్టఛాయలు వున్నాయి.

ఆమెను ఎవరైనా వొకఫిలుము డైరెక్టరు చూచివుంటే అతగాడు అతి ఆనందంతో ఆమెను తనఫిలుముకంపెనీలో చేర్చుకునేవాడు.

విశ్వనాధం భావాలు ఈమాదిరిగా పరుగెడుతూవున్నాయి.

ఇంతలో అతనికి మళ్ళీ తననవల సంగతి జ్ఞాపకంవచ్చింది. ఈనాటి రాత్రి మరి వొక వ్యభిచారగృహానికి వెళ్ళి మరికొంత కొత్త అనుభవం సంపాదించడానికి అతను సంకల్పించుకున్నాడు.

వ్యభిచారిణులలో మరివొక తరహావారిని చూడ్డానికి నిశ్చయించుకున్నాడు.

వ్యభిచారిణులందరూ కృపావతి అంతటి అందమైనవాళ్ళయి వుండరు. వారిప్రవర్తనకూడా కృపావతి ప్రవర్తనలాగు వుండదు.

ఈవ్యభిచార గృహాలకి తాను పోవడం నవలారచనకు పనికివచ్చే అనుభవం సంపాదించడానికే అనే సంగతిమరిచిపోకూడదనుకున్నాడు.

సాయంకాలమైంది. అద్దం ఎదట నిలబడి విశ్వనాధం క్రాపుదువ్వుకుంటూ శృంగారించుకుంటున్నాడు.

తుదకు బయలుదేరాడు. అతని కాళ్లు అతన్ని ముల్లాసాహేబ్ వీధికి తీసుకువెళ్లాయి. తిన్నగా అతడు మళ్ళీ నిన్నటివ్యభిచారగృహానికే వెళ్లాడు.

౭

గుమ్మంలో కాలుపెట్టీపెట్టడంలో వృద్ధవనిత ప్రత్యక్షం. తన వృత్తికి తగిననవ్వునవ్వి ఆమె అతణ్ణే ఆహ్వానించింది. అతనికి మా

[౪౬౫-వ పేజీ చూడండి.

౪౬౦-వ పేజీ తరువాయి. ]

మూలు ధోరణిలో చెక్కలు, తామలపాకులు అందించింది.

అందించి వెంటనే ఆమె వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళడంతోటే కృపావతి ప్రవేశించింది.

'నాసంగీతం మీకు ఇంకా విసుగు పుట్టించలేదన్నమాట' అంటూ కృపావతి అతనిముఖంలోకి తవ్వి చూసింది. ఆమె పెదవులమీద ఆదర మందస్మితం నాట్యంచేస్తూవుంది.

ఆమె ఆచూపుల అర్థంఏమిటి? విశ్వనాథం పోల్చిపట్టలేక పోయాడు. ఆ అర్థం తెలిసికోడానికి అతడు ఏమి ఇమ్మన్నా ఇచ్చివుండేవాడు.

'నీపాటలంటే నాకు ఎప్పటికేనా విసుగుపుడుతుందని నీవు ఎందుకు అనుకోవాలి?' అని విశ్వనాథం ప్రశ్నించాడు.

ఈనాడు అతనికి నిన్నటిభయం లేదు. కొంచెం సాధారణస్థితిలోకి, మామూలు ధోరణిలోకి వచ్చాడు.

'ఎందుకా? వ్యభిచారగృహాలకువచ్చే పురుషులకు ఆగృహాల్లోని స్త్రీలు కేవలం ఆటవస్తువులుకదా!' అని కృపావతి అంది.

'కాని, కృపావతీ! నీవు సాధారణస్త్రీవికావు. కాబట్టి నీవిషయంలో ఆసామాన్యసూత్రం వర్తించదు,' అని విశ్వనాథం అన్నాడు.

కృపావతి నవ్వింది- ఆనవ్వులో సానుతాపం గర్భితమైవుంది. 'నాలాగు వ్యభిచారగృహాల్లోవుండే స్త్రీలకు ఎంతమందికి ఈమాదిరిగా ఇట్టిమాటలు మీరు చెప్పివున్నారో?'

'వొక్కరికే చెప్పివున్నాను'

'అట్లా అంటారని నాకు తెలుసు' అన్నది కృపావతి.

విశ్వనాధుడు తాను చెప్పేది నిజమని ఆమెను నమ్మించడానికి ప్రయత్నించలేదు. పైగా సిగరెట్టు ముట్టించాడు. పెద్దదమ్ము వొకటి తీశాడు. చేతివేళ్ళసందున ఇరికించిన సిగరెట్టువైపు ఊరికే చూడసాగాడు.

'మీరు ఈవేళ ఎందుచేతనో విచారగ్రస్తులయివున్నట్లు తోస్తూవుంది. అట్లు వుండడానికి కారణం నేను అడగవచ్చునా?' అని కృపావతి అడిగింది.

సిగరెట్టు మీదనుంచి అప్పుడు అతడు తన దృష్టిని కృపావతి ముఖంమీదికి మరలించాడు.

ఈవేళ ఆమెముఖంలో కూడా ఏదో కొత్త మార్పువచ్చినట్లు అతనికి తోచింది.

ఆమె ఆలోచనాగ్రస్త అయివున్నట్లు, నిన్నటిలాగున ప్రశ్నలతో ఆమె తనను విసిగించే తలపు నేడు లేనట్లు అతను కనిపెట్టాడు.

సాధారణ వ్యభిచారస్త్రీలనుండి వేరుచేసే విశేషగుణం ఏదో ఆమె వద్ద వున్నది.

అతడు మార్దవ మధురంగా అన్నాడు: 'కృపా! రాత్రి అంతా నిన్ను గురించే చింతిస్తూవున్నాను.'

'మీదయకు కృతజ్ఞురాలను' అన్నది కృపావతి కొంచెం అలసభావంతో.

'నేను చెప్పబోయేది నీకు ఇష్టంగా వుండకపోవచ్చు' అన్నాడు విశ్వనాథం ఆమె అలసభావాన్ని గమనించనట్లు.

'ఇష్టం లేకపోతే ఏమిలెండి ఇష్టంవున్నట్లు నటిస్తాను.' అం కృపావతి.

'వద్దు. వద్దు. నావిషయంలో నీవు ఏమీ నటించవద్దు.'

'సరే, అయితే. నటించడ లేదనిపించేటట్లు నటిస్తాను. కా మీరు నిన్నటిరాత్రి నన్నుగురిం ఏమనుకుంటూ వుండినారో, దం చేసి, చెబుతారా?'

'కృపా! నీ వీ వ్యభిచారగ హజీవితాన్ని మానివేయలేవా స్త్రీపొందగల అతినికృష్టజీవి ఇంతకంటె మరి వొకటి లేదని నీ తెలియదూ?'

'వ్యభిచారగృహాలకు వచ్చే రుషులు ఎప్పుడూ చెప్పేమాట అవే. కాని మాస్త్రీలకు ఆవి యంలో నమ్మకంలేదు. దేశంల నిరుద్యోగసమస్య ప్రబలివుంది అంటారు. అన్నివృత్తుల్లోన కావలసిన వారికంటె ఎక్కు మంది ఉంటారంటారు. కాని వ్యభిచారగృహాల్లో మేముధనా ఎప్పుడుకాని లోపంలేని సుఖజీవ చేస్తున్నాము.'

తింక వొకటే సమస్తమ నీవు ఎప్పుడుకాని నీకి ఆలోచించలేదూ?'

'నీతివిషయం!' కృపావతి తృణీకారంగా నిట్టూర్పువిడిచింది. 'మా
రీరాలు ధనానికి అమ్ముకోవడం
తికాదంటారు. కాని, వొకసంగతి
ా పురుషులు డబ్బుకోసం అంతె
అమ్ముకుంటారు; యభిప్రాయాల్ని
మార్చుకుంటారు; తుదకు దేశా
్నికూడా కుదవపెడతారు. మీ
పురుషులు చేసే ఈ పనికంటె మా
రీరాల్ని మేము డబ్బుకు అమ్ము
ోవడం దోషమా?'

'నీ వృత్తిని సమర్థించుకోవడం
ో నీవు చాలా సమర్థురాలివి.
ాని, కృపావతీ! నీహృదయం సం
్తి నీవు ఏమీ ఆలోచించావు
ావు.'

'హృదయం!' ఆ శబ్దం వినడా
కే ఏదోవింతగావున్నట్లు మాట్లా
ంది. మార్కట్టులో విలువలేని
దార్థాన్నిగురించి ఎందుకు మా
ట్లాడుతారూ!'

'కృపా! హృదయాన్ని నీవు అం
చులకగా తోసి పారవేయలేవు.'
ంటూ అతడు ఆమెచేయి పట్టు
న్నాడు. మృదువుగా ఆమెచేతి
వేళ్ళు నలిపాడు. ఆమెవ్రేలి ఉంగ
ాన్ని స్పృశించాడు. అంతవరకు
ఆమె ఏమీ మాట్లాడలేదు.

అందుమీద విశ్వనాథం ధై
ర్యంతెచ్చుకుని ఆమెను దగ్గరకు
సుకోవడానికి అయత్తపడ్డాడు.

అప్పుడు ఆమె చెప్పింది: 'నా
ంగీతం వినడానికిమాత్రమే ఓ ‍కు
బ్బు ఇచ్చివున్న సంగతి వ
ాడదు.'

'అయితే, నీపాటలకు ఇచ్చిన డబ్బుకంటె ఎక్కువడబ్బు ఇస్తాననుకో, అప్పుడో,' అంటూ విశ్వనాథం కొంచెం కొంటెగా ప్రశ్నించాడు.

'ఎంతడబ్బుఐనా ఇచ్చేటందుకు మీకు శక్తిలేదని నేను అనుకోటంలేదు. కాని యమ్ముడుపోవడానికి నాకు ఇష్టంలేదనుకోండి, అప్పుడు ఏమి చేస్తారు?'

ఆమె అంత కుండబ్రద్దలుకొట్టినట్లుగా మాట్లాడుతుందని అతను అనుకోలేదు. కాని ఆమె తెగించి మాట్లాడినప్పుడు అతను కూడా తెగించి నాజూకువిడిచి మాట్లాడడానికి ప్రారంభించాడు.

'ఇంతవరకు నీవు అమ్ముడు పోలేదూ?' అనేప్రశ్న అతని నోటినుండి వెలువడింది. తోడనే అతనికి వల్లమాలిన సిగ్గువచ్చింది. తాను మోటగా వర్తిస్తున్నానేమో అనే సంకోచంకూడా అతనికి కలిగింది.

ఆమె ప్రత్యుత్తరంకోసం అతడు అత్యాతురతగా ప్రతీక్షించాడు. ఆసమయంలో అతనికి వొకక్షణం వొక యుగంలాగున అనిపించింది. ఆయుగితక్షణాల్ని వెళ్ళదోయడం అతనికి చాలాకష్టమనిపించింది.

ఎంతసేపటికి ఆమె జవాబు చెప్పలేదు. జవాబుకు బదులుగా ఆమె కళ్లు ఎత్తి అతని ముఖంకేసి తేరిపారచూసింది.

ఇంతవరకు నిన్నకాని, ఈవేళకాని ఆమె అతన్ని అట్టి చూపులతో చూచి వుండలేదు.

ఆవిశాలనేత్రాలలో అతనికి వొకక్రొత్త ప్రపంచం కనిపించింది.

ఉన్నట్టుండి ఆమె తనముఖాన్ని తిప్పివేసుకుంది. తనరహస్యం అతనికి తెలిసిపోయినట్లుగా ఆమెభయపడుతూవున్నట్లు కనిపించింది.

అప్పుడు ఆమె సన్ననికంఠంతో 'నేను ఈవేళ చాలా అలసివున్నాను. మీ ప్రశ్నకు రేపు సమాధానం చెబుతాను. అంటే రేపుకూడా నాపాటలు వినడానికి మీరు ఇక్కడికి రాదలచివుంటే సమాధానం చెబుతాను అన్నమాట' అని అన్నది.

విశ్వనాథం విన్నాడు. నాపాటలు వినడానికి రాదలచివుంటే అనే మాటల్ని ఆమె నొక్కి పలికివుండడం అతడు గమనించాడు. తాను ఆమెవద్దకు పాటలు వినడానికి కాక వేరే ఉద్దేశంతో వచ్చివున్నట్లు అనుకున్నదా అని యనుమానించాడు.

ఈ అనుమానంతోనే అతడు ఇంటికి ప్రయాణమయ్యాడు. హృదయం అనుమానగ్రస్తమై వుండినా అతని హృదయసీమలో ఏదో సుఖమయభావం తావుసంపాదించుకున్నది.

౨

అట్టి సుఖమయభావంతో వుండడానికి అవకాశంలేదని విశ్వనాథం అనుకున్నాడు.

ఇంతాచేసి, కృపావతి, వొక

కులట—నీతి, నియమంలేని వ్యభిచారిణి.

ఈవిషయంలో అతడు ఆత్మదృష్టిని కొంతసేపు కట్టిపెట్టాడు. తనుకాక ఇతరుడు ఒకడు కృపావతిని సందర్శిస్తూవున్నట్లు, తాను ఊరికే వారి చర్య పైనుండి కనిపెడుతూ వున్నట్లు భావించుకున్నాడు.

అప్పుడుకూడా కృపావతి అతిలోకసౌందర్యం అతణ్ణి ఆకర్షించకుండా వుండలేదు.

సౌందర్యమేకాదు ఆమె తెలివికూడా అపూర్వమైనదే.

అయినా ఆమె తన్ను అంతగా ఆకర్షించడానికి కారణం తాను ఎట్టిసంయమంకాని లేకుండా ఆమె అంటే నిప్పుదగ్గర వెన్నలాగు కరిగిపోవడమే అనుకుని తన్ను తాను నిందించుకున్నాడు.

మళ్లీ దీర్ఘంగా ఆలోచించుకున్నాడు. ఒకవేళ ఆమె కులట కాకుండావుంటే ఆమెసౌందర్యాన్ని అట్లా గ్రోలడానికీ, ఆమె సంగీతాన్ని అట్లా వినడానికీ అతనికి అవకాశంవుండేదా?

స్థితి అట్టిదికాగా తనభావాల్ని దాచుకోవడంలో అర్థమేమిటి?

ఆమెపట్ల తన భావాలు సత్యప్రేరితాలు అయితే ఇక ఆ భావాలతో దాగుడుమూతలాడుతూ వానిని కప్పిపుచ్చే పిరికితనానికి తాను ఎందుకు దాసుడుకావాలి?

ఈ ప్రశ్న అతని హృదయసీమలో పొడుచూపిందో, లేదో అప్పుడే యతనికి తాను కృపావతిని ప్రేమిస్తూవున్నట్లు అతనికి తెలిసిపోయింది.

ఇకతాను సంఘపుకట్టుబాట్లను పట్టుకుని వ్రేలాడడం దేనికి? కట్టుబాట్లు అనేవి తెలివిలేని, చురుకులేని అంధప్రాయులైన సామాన్యప్రజలకి.

తాను సామాన్యప్రజలలోనివాడు కాడు. విద్యాధికుడు. అవసరంవచ్చినప్పుడు తన విశేషాన్ని అతడు లోకానికి చూపాలి.

అందుచేత తాను కృపావతిని పెళ్లాడడానికి సంసిద్ధుడను అయివున్నానని అతను అనుకున్నాడు.

ఆమె వ్యభిచారిణి ఐనమాట నిజమే. ఐతే మనస్సంబంధమైన వ్యభిచారంకంటె శారీరక వ్యభిచారం ఎక్కువ దోషయుక్తమైనదా?

అన్యపురుషుడు అంటే, ముట్టని శరీరాలుగల స్త్రీలను పెండ్లాడామని చాలామంది పురుషులు గొప్పగా చెప్పుకుంటారు. కాని ఆస్త్రీల హృదయాలు అన్యపురుషులను అంటీ, ముట్టకుండావున్నాయి అని ఎట్లా అనుకోవడం?

శారీరకపావిత్ర్యంకంటె మానసికపావిత్ర్యం ఎక్కువ విలువ కలదికాదూ?

శారీరకపావిత్ర్యం!

కృపావతి తన శరీరాన్ని అతని కౌగిలికి అందనీయకుండా వుండిన విషయం అతనికి జ్ఞాపకంవచ్చింది.

కృపావతి వృత్తాంతరహస్యం ఏమిటి?

## ౯

ఇట్టి సంశయగ్రస్తచిత్తంతో
ఇట్టి విపరీతభావాలతో మరునా
అతడు కృపావతిని దర్శించాడు.

అతడు ఎంత ప్రయత్నించి
అచలచిత్తంతో వుండలేకపోయ
డు. అతణ్ణి ఒకవిధమైన భయ
కూడా ఆవేశించింది. శరీరం కొ
గా కంపించసాగింది.

కృపావతికూడా అతన్ని ప్ర
లతో విసిగిద్దామనే ధోరణి
వున్నట్లుగా కనిపించలేదు.

ఆమె మందహాసంలో నే
ఏదో పవిత్రభావం తరళిస్తూవుంద

విశ్వనాథానికి ఆమె విశాల
నంమీద విషాదఛాయలు విర
గా కనిపించాయి.

'రెండుపాటలు పాడమంటారా
అని కృపావతి విశ్వనాథాన్ని
డిగింది.

'వద్దు. ప్రథమంలో నీవు ని
చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుకో

'సరే. మీనిన్నటిప్రశ్నకు సమ
ధానం చెప్పేముందు నేనుమిమ్మ
వొక ప్రశ్న వేస్తాను. దానికి తమ
దయచేసి సమాధానం చెప్పం
మీవంటి విజ్ఞాననిధులు, విద్యా
తులు వ్యభిచారగృహాలికి ఎం
వస్తారో నేను తెలుసుకోవచ్చునా

విశ్వనాథానికి కొరడా దె
తిన్నట్లు అయింది. ఒక్కనిమిష
అతనికి ఎట్టిభావాలుకాని క
లేదు. అప్రతిభుడై ఆమెముఖా
తేరిపారచూశాడు.

...క్షణం తవ్వుతూవుండగా ధో

గోయిన దొంగస్థితిలో పడ్డాడు, శ్వనాథం.

సన్నని బెదురుకంఠంతో విశ్వ నాథం అడిగాడు 'కృపావతీ! నీవు న్ను ఎరుగుదువా?'

కృపావతి ముఖంమీద మంద హాసం. ఆ హాసంలో విజయచిహ్న కాకుండా విశ్వనాథంపట్ల సాను భూతిచిహ్నంకూడా ముద్రితమై ంది.

'తెనుగుభాష చదవనేర్చినవా లో 'కళ్యాణి' గ్రంథకర్తను తెలి యనివారు ఎవరున్నారు? అతని ఛాయాచిత్రం తెలుగుపత్రికలే కా ండా మద్రాసులోని ఆంగ్లపత్రి లన్నీకూడా ప్రచురించివున్నాయి' ని కృపావతి చెప్పింది.

సాధారణంగా రచయితలకు మ రచనల్ని ఎవరేనా పొగుడు తావుంటే చాలా ఆనందమౌతుం . కాని ఇప్పుడు విశ్వనాథానికి ట్టి ఆనందం లేకపోయింది.

అతణ్ణి కృపావతి ఆనమాలు ట్టేసింది. అతనిసంగతి ఆమెకు ర్తిగా తెలిసిపోయింది.

తనసంగతి ఆమెకు మొదట్లోనే లిసిందా? ఇది ఇప్పటి అతని జ్ఞాస.

'కృపావతీ! నన్ను మొదటిరో నే పోల్చుకున్నావా?' అని అడి డు.

'ఆ. ఈగదిలో కాలుపెట్టీ పె కంతోటే, మీ ముఖం చూసీ డడంతోటే మిమ్మల్ని ఆన లు పట్టేశాను. నేను మీ ఆనమాలు పట్టలేకపోలేదు.' అన్న ది కృపావతి.

'నేను మీలాగ ఆనమాలు పట్టలేకపోలేదు. ఏమిటి, కృపా వతీ!, నీ యీమాటకు అర్థం?'

'ఆవిచారణ ప్రస్తుతం ఆపండి. ముందు ముఖ్యంగా తమరు వ్యభి చారగృహాలకు ఎందుకు వస్తున్నా రో చెప్పండి. నీతులు బోధించి ఇచ్చటి వ్యభిచారస్త్రీలను ఉద్ధరిం చడానికా? లేక రాబోయే ఎన్ని కలలో వారి ఓట్లు కాన్వాసుచేయ డానికా?' అని కృపావతి అడిగింది.

అప్పుడు విశ్వనాథానికి తాను వ్యభిచారగృహానికి ఎందుకు రావ లసివచ్చిందో చెప్పక తప్పిందికాదు.

అతడు ఆవృత్తాంతాన్ని చెప్పి ముగించినతోడనే కృపావతి దీర్ఘ మైన నిట్టూర్పు విడిచింది.

'నేను అనుకున్నదానికంటె ప్ర పంచంలో అనేకతరగతుల ఉన్మా దంవుందన్నమాట. ఐతే, మీఅన్వే షణలో ఎంతటి స్వార్థమున్నదో, దాని ఫలితాలు ఎంతటి విషాదక రాలు అయివుంటాయో ఒక్క సారి అయినా అనుకుంటిరా?' అని కృపావతి అడిగింది.

'కళాన్వేషి జిజ్ఞాసను—అనుభ వాన్ని స్వయంగా పొందుదామనే కాంక్షను స్వార్థమని ఎట్లా అన గలవు? దానివలన కలుగు విషాద కరఫలితాలు ఏమిటో, చెప్పు, చూద్దాము.'

'ఆ విషాదకరఫలితాలినే ఊ హించుకో లేకుంటిరా? వ్యభిచార గృహంలోవుండే వొక యువతిదగ్గ రకు మీరు వెళుతారు. ఆమె అప్పటికి అక్కడి పరిస్థితులకు అలవాటై వుంటుంది. ఆమెకు వొకవిధమైన తృప్తికలిగి జీవితం ఒకమాదిరిగా జరిగిపోతూ వుంటుం ది. అట్టి స్థితిలో మీరు ఆమెను దర్శిస్తారు. మీ ముఖవికాసం—మీ స్నేహం—మీ చనువు — లోకప్రసి ద్ధమైన మీ పేరు ఆమెను అతిగా ఆకర్షిస్తాయి. ఆమెలో నిద్రాణమై వున్న ప్రేమతంతువుల్ని ఉడుకె త్తించి ఉద్రేకపరుస్తాయి. మీకు ఆమె ప్రేమార్పణం కావించుకొం టుంది. ఈలాగా మీరు మీరు కోరిన అనుభవం చిక్కుతుంది. మీ పనిని మీరు చేసుకుని వెళ్లిపో తారు. వినూత్నానుభవంతో మీ రు నవలవ్రాసి విశేషవిఖ్యాతిని పొందుతారు. విఖ్యాతితో పాటు విత్తాన్నికూడా ఆర్జిస్తారు. కాని అక్కడ వ్యభిచారగృహంలో మీకోసం ప్రేమార్పణం కావించు కొన్న యువతి విరహంతో చిక్కి శల్యమౌతుంది. బ్రతికివున్నంతకా లమూ ఆమెను ఆబాధ వీడదు! ఇది స్వార్థంకాదని మీరు చెప్ప గలరా? ఇది విషాదకరపరిస్థితుల్ని కలిగించదని మీరు అనగలరా?'

'నీవు చెప్పేదానిలో కొంత సత్యంవుందని అంగీకరిస్తాను. నేను ఈ విషయాన్ని ఆ దృష్టిలో ఆలో చించలేదు. కాని ప్రస్తుతం నా విషయంలో ఈ సంగతి తల్లక్రిందు లు అయింది. నేనే వలలో చిక్కు

పడ్డాను. నీవు నాకోరకు పాటపాడిన మరునిమిషంనుంచీ నీ మీద నా మనస్సు లగ్నమైవుంది. నేనంటే నీకు అభిమానంవుందా? కృపా! నన్ను వివాహంచేసుకోడానికి అంగీకరిస్తావా?

'నావంటిస్త్రీ కలలో కూడా అనుకోవడానికి వీలులేని విషయం ఇది. నక్షత్రంవచ్చి మిణుగురుపురుగును పెళ్లాడ మన్నట్లుగావుంది. కాని మిణుగురుపురుగుకి నక్షత్ర లోకంలో స్థానంలేదనే సంగతి తమరు గ్రహించాలి.'

'కృపావతీ! అట్టి ఉపమలతో నిన్ను నీవేల కించపరచుకొంటావు? నిన్ను చూచిన క్షణంనుంచీ నీవు సాధారణస్త్రీవి కావని నేను గుర్తించాను. పదిలక్షలమంది పడతులలో నీవంటిది వొకతె దొరుకుతుందేమో! నీవంటిదానితో నాకు పరిచయం కలిగించిన నా అదృష్టాన్ని నేనే అభినందించుకుంటాను.'

'నీ ఈ ఉద్విగ్న ప్రేమనుగురించి సంఘం ఏమనుకుంటుందో నీవు ఊహించావా?'

'సంఘం!' ఆశబ్దాన్ని అతను తృణీకారభావంతో ఉచ్చరించాడు. కాని అంతలో కంఠస్వరం మార్చి 'సంఘం ఏదేనా చేయగలిగితే నిన్ను పెళ్ళాడగలిగిన నా ధైర్యాన్ని అభినందించాలి. అంతే.'

'సంఘం అట్లా చేస్తుందని అనుకోవడానికి నీవు బొత్తిగా అమాయకుడవై వుండాలి.' ఆమె కంఠం స్వరం సంఘంవిషయంలో అతనికి ఏమీ అనుభవంలేనందుకు సానుతాపం తెలిపేదిగావుంది. 'బహుశా సంఘం నిన్ను బహిరంగంగా ప్రశంసించవచ్చు. కాని చాటున నిన్ను అతిగా హేళనచేస్తుంది.'

'కాని, నేను సంఘంయొక్క నిందా స్తుతులను పాటించను. నీతో సుఖంగా వుండగలిగిననాడు నేను సంఘంయొక్క నిందాస్తుతులను పాటించను.' అని విశ్వనాథం ప్రపంచానుభవాన్ని ఏమాత్రం పరగణించనట్లు మాట్లాడాడు.

'అయితే, నన్ను చేపడితే మీకు సుఖం కలుగుతుందనే సునిశ్చితాభిప్రాయం మీకు కలిగిందా?'

'కలిగింది. కృపావతీ! కలిగింది. నిన్ను చూసినకొద్దీ నాకు ఆ అభిప్రాయం మరింత దృఢతరమౌతు వుంది. ఇక నీపట్ల నేను అవలంబించిన మోసానికి నన్ను నేను క్షమాపణ కోరవలసివుంది. నేను కేవ కళకోసమే ఈ పని చేశానని నీ నమ్మాలి.

కృపావతి చాలా సేపటివరకు ఏమీ మాటలాడలేదు. ఆమె వునుకాదులకొరకు విశ్వనాథ అత్యాతురతతో వేచివున్నాడు.

౧౦

'మీరు ఒక్కరే మోసంచేసి వారని విచారించకండి. నేనే మిమ్మల్ని ఎక్కువగా మోసంచే ననుకుంటాను.' అన్నది కృపావ

'నీ మాటల అర్థం నాకు బో పడడంలేదు.' విశ్వనాథం మ ఫలకంమీద ఏదో వొక అపూ భావం పొడచూపింది.



'శ్రీ శాగదారాయలసీమ ఫిలుమువారి జయప్రద ఫిల్ములోని ఒక దృశ్యము.'

కృపావతి ముఖం హాసాంచితమైంది. ఆమె నేత్రాల్లో ప్రేమజ్యోతి వెలుగుతూవుంది. 'మీరు గుర్తించలేదనుకుంటాను. మీరు పద్మిని' చూడలేదా? 'పద్మిని'టాకీచూడనివారు తెలుగుదేశంలో వున్నారంటే నేను నమ్మలేను.'

విశ్వనాథం ఆశ్చర్యచకితుడు, అప్రతిభుడు అయ్యాడు. చాలా సేపటివరకు అతడు మాట్లాడలేకపోయాడు. ఊరికే కృపావతి వైపు తేరిపారచూస్తూ వుండినాడు. ఆమెను ఇదివరకు ఎప్పుడూ చూచి వుండనట్లూ, ఆమె అప్పుడే దేవలోకంనుంచి దిగివచ్చినట్లూ అనుకొని ఆమెను అతను తేరపారచూస్తున్నాడా అనిపించింది.

ఉన్నంట్టుండి అతడు కుర్చీమీదనుంచి లేచి నిలబడ్డాడు. అతడు ఆనందోద్వేలితుడైనాడు.

'అయితే, నీవు 'మోహన'వన్నమాట. పద్మిని పాత్రధారిణివైన నిన్ను ఎట్లు మరిచిపోగలిగినానా అనేది నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. నిజంగా నేను గుడ్డితనంగా ప్రవర్తించాను. మొదటిరోజునే నాకు అనుమానంతగిలింది. నిన్ను ఎక్కడో చూచివున్నానని అనుకున్నాను. నీకంఠస్వరంకూడా ఎక్కడో విన్నట్లే అనిపించింది. కాని మన తత్వశాస్త్రం చదివిన దోషానికి అది మనస్సుచేసే దోషంగా తోసిపారవేశాను. నేను ఎంతటి మూర్ఖుణ్ణి!'

మోహనం నవ్వింది. 'మీరు అంతగా విచారించకండి. పద్మిని వంటి రాజపుత్రవీరనారీమణి వేషాన్నిధరించిన నన్ను వ్యభిచారిణిగా నటిస్తూవున్న ఈరూపంలో పోల్చుకోవడం చాలాకష్టం.' అని అంది.

'అయితే, మోహనం! నీవీపనిని ఎందుకు చేస్తున్నావు?'

'మీరు ఏ భావంతో ఈవ్యభిచారగృహానికివచ్చారో నేనున్నూ అదేభావంతో ఈవ్యభిచారగృహానికి వచ్చివున్నాను. మా కంపెనీ డైరెక్టరులు ఈసంవత్సరం వొక కొత్త ఫిలుమును షూట్ చేస్తూ వున్నారు. ఆఫిలుములోని నాయకురాలు వ్యభిచారిణి. ఆ ఫిలుములో నేను నాయకపాత్ర ధరించవలసి వుంది. ఆ పాత్రధారణం సహజంగా జరగాలంటే వ్యభిచారిణుల జీవిత విధానంతో స్వయంగా అనుభవం సంపాదించాలని తలచాను.'

విశ్వనాథం ఆశ్చర్యానికి అవధి లేకపోయింది. కొంచెం సద్దుకుని విశ్వనాథం కృపావతిని అడిగాడు. 'అయితే, మోహనం! ఒకసారే నా అనుభవం సంపాదించావా?'

'మీకంటె ఎక్కువ ఏమీ నేను సంపాదించలేదు.' అంటూ ఆమె నవ్వింది. పైగా ఆమె అన్నది: 'కాని నాకు వొకసంగతిమాత్రం తెలిసివచ్చింది. కవికాని, కళాకారుడుకాని సృష్టిచేయడానికి అనుభవంవుండవలసిన అవసరంలేదనే సంగతిమాత్రం నాకు తెలిసివచ్చింది. షేక్స్పియరు తన నాటకాల్లో సృష్టించిన అందరిపాత్రలను జీవితంలో అభినయించి అనుభవం సంపాదించి వుంటాడనడం నమ్మరానిమాట.'

'మోహనం! నీవు చెప్పేమాట నిజం. మనఇద్దరమూ చాలా పొరపడ్డాము'అంటూ విశ్వనాథం ఆమెను తన కౌగిలిలోకి లాక్కొని ఆమె ఎఱ్ఱని పెదవులు ముద్దుపెట్టుకున్నాడు.

'కల నిజమైనట్లు ఉంది' అని అంది ఆమె అతని కౌగిలిలో లక్క లాగున కరిగిపోతూ.



'శ్రీ శారదా రాయలసీమ ఫిలుమువారి ముప్రద ఫిల్ములోని ఒకనాట్యవిన్యాసము.'